www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -103 శనివారం 12 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ లేదు

## రోహిత్ వేముల మరణానికి కారణమైన రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?: మల్లు భట్టివిక్రమార్క

- బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని మండిపాటు
- రోహిత్ వేముల ఆత్మహత్య పై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్న భట్టి
- త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడి
- రోహిత్ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని విమర్శ



హైదరాబాద్, **జులై 11ప్రజావినికిడి** కర్ణాటక తరహాలో తెలంగాణలో పవర్ షేరింగ్ లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వంలో అందరం టీమ్ వర్క్‌తో పని చేస్తున్నామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు .బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, ప్రజల్లోకి వెళ్లడం లేదని విమర్శించారు. రూ. 2 లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది తమ ప్రభుత్వం నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే రుణమాఫీ చేసినట్లు చెప్పారు. సన్న బియ్యం విజయవంతమైందని, గతంలో వలె పక్కదారి పట్టడం లేదని ఆయన అన్నారు. ఉచిత బస్సులకు మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన పేర్కొన్నారుమిగతాది 2లో...



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్


హైదరాబాద్,**జులై 11ప్రజావినికిడి** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందనిమిగతాది 2లో...

# కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం

- కమిషన్‌ను సర్కారు తప్పుదోవ పట్టిస్తున్నది :హరీశ్‌రావు విమర్శ

2లో





# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

2లో

ఎమ్మెల్యే రాజాసింగ్

# రాజీనామా ఆమోదం

పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు



2లో

తెలంగాణలో

# ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2లో

# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హోటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్, **జులై 11ప్రజావినికిడి** హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హోటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్..

భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు

# అమెరికా షాక్!

నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును పెంచిన ట్రంప్ ప్రభుత్వం

రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు

యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు



2లో

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి) ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష..



రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు




పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యూచర్ సిటీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూసీ సుందరీకరణ పనులు ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతాయని హామీ ఇచ్చారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ పనులు జరిగితీరుతాయని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తోందని తెలిపారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశమే లేదని ఆయన వ్యాఖ్యానించారు.

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. రోహిత్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోకుండా... పదవులు ఇస్తున్న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని భట్టివిక్రమార్క తెలిపారు. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్ కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి ఇచ్చారని మండిపడ్డారు. దేశంలోని దళితులు, ఆదివాసీలకు గౌరవం లేకుండా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి బీజేపీ పదవులు ఇస్తుందని దుయ్యబట్టారు. వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని... బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని చెప్పారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. రోహిత్ వేముల చనిపోతే ఆయన కుటుంబాన్ని కేసీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. యూనివర్సిటీల సంక్షేమాన్ని ఏ రోజూ పట్టించుకోలేదని మండిపడ్డారు.

# కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం

### - కమిషన్‌ను సర్కారు తప్పుదోవ పట్టిస్తున్నది :హరీశ్‌రావు విమర్శ

హైదరాబాద్, **జులై 11ప్రజావినికిడి**

కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం ఆ కమిషన్‌కు ఆయన అదనపు సమాచారం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కమిషన్ గురువారం సమయమిచ్చిందనీ, కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నట్టు కమిషన్‌ను అనుమతి కోరగా అంగీకరించిందని చెప్పారు. వారిచ్చిన సమయం ప్రకారం, శుక్రవారం కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారాన్ని అందించామన్నారు. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని తెలిపారు.

" మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెటరీకి లేఖ రాశా. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగా. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నివేదిక రూపంలో ఇచ్చాం. మా సమాచారం ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆ ఆరుసార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. మూడు సార్లు శాసనసభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలనూ కమిషన్‌కు అందించాం. లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమమైనటు వంటిది" అని హరీశ్‌రావు వివరించారు. "కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం. ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వం మేం అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్‌కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అంతేకాక ప్రజాభవన్‌లో జరిగింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదనీ, కాంగ్రెస్ తెలంగాణకు 50 ఏండ్లుగా చేసిన మోసాలకు కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని విమర్శించారు. ఉమ్మడి ఏపీలో సెక్షన్ 3ని సాధించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. ట్రిబ్యునల్ ఆయన వల్లే వచ్చిందన్నారు. సీఎం రేవంత్ అతి తెలివి ప్రదర్శిస్తున్నారని వ్యాఖ్యానించారు.

### ఎమ్మెల్యే రాజాసింగ్

# రాజీనామా ఆమోదం


### పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

హైదరాబాద్,**జులై 11ప్రజావినికిడి:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

### ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు

# అమెరికా షాక్!

హైదరాబాద్, **జులై 11ప్రజావినికిడి**



అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్-ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది. అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది.

యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది.

ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.ఈ వీసా ఫీజుల పెంపు 2026 సంవత్సరం నుంచి అమలులోకి రానుంది.

# పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

### పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి, **జులై 11ప్రజావినికిడి** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

### ఏపీ మద్యం కుంభకోణం కేసులో

# నిందితుల ఆస్తుల జప్తు

### విజయవాడ కోర్టు అనుమతి

**రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు**

**ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

హైదరాబాద్, **జులై 11ప్రజావినికిడి::**తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

### మోహన్ భగవత్ వ్యాఖ్యలు

### మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

### భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

న్యూఢిల్లీ, **జులై 11ప్రజావినికిడి**



రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శనివారం 12 జులై 2025

# పట్రాన్ పబ్లిక్ స్కూల్లో వనమహోత్సవం..
## పాల్గొన్న బిజెపి నాయకురాలు పద్మా రెడ్డి..






**ప్రజావినికిడి,(నాగోల్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో వనమహోత్సవ కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుంది అందులో భాగంగా శుక్రవారం రోజు మనసురాబాద్ డివిజన్ లోనిపట్రాన్ పబ్లిక్ స్కూల్ ల్లో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకురాలు పద్మా రెడ్డి హాజరై స్కూలు ప్రాంగణంలో మొక్కలు నాటారు.పద్మా రెడ్డి మాట్లాడుతూ,వృక్షో రక్షతి రక్షిత చెట్లను మనం రక్షించినట్లయితే చెట్లు మనలను రక్షిస్తాయి చెట్లు నాటడం వలన పర్యావరణం సమతుల్యంగా ఉండి సకాలంలో వర్షాలు పడి నీటి ఎద్దడి ఉండదు చెట్లు మానవుని మనుగడకు ఎంతో గాను ఉపయోగపడతాయి చెట్లు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ ప్రాణవాయువుని ఇచ్చి ఆయుష్షను పెంచే విధంగా చేస్తాయి చెట్లు అనేక జీవులకు నివాసం కల్పించి మనకు పండ్లు వేసవికాలంలో నీడనిచ్చి సేద తీరుస్తాయి అందుకే విద్యార్థులు మీ ఇంటి ముందు గానీ ఖాళీ ప్రదేశాలు ఉన్నచోట మొక్కలు నాటాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కిరణ్ గౌరీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ...



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భారతీయ జనతా పార్టీ తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ రావు ను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, మచ్చ సుధాకర్ రావు, ఓబిసి మోర్చా నాయకులు, ఓబీసీమోర్చా నాయకులు మల్చాలం మురళి,శ్రీనివాసాచారి, గిరిజన మోర్చానాయకులు వినోద్ నాయక్,గజ్జల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజావినికిడి,(సంగారెడ్డి)**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ చర్య ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న కాంగ్రెస్ పార్టీ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు అబ్జర్వర్, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్,టీ జి ఐ సి చైర్మన్ డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, మరియు కో అబ్జర్వర్.జనరల్ సెక్రటరీ దయాకర్, హాజరై పటాన్చెరు నియోజకవర్గంలో గ్రామం మండలం బ్లాక్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రుద్రారం ఘటన అత్యంత దురదృష్టకరం
### అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపన సీసీ కెమెరాలు ఏర్పాట్లు జీఎంఆర్



**ప్రజావినికిడి,(పటాన్చెరు):**పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో చర్చించి అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపనతో పాటు సీసీ కెమెరాలు బలిపీఠం ఆలయం చుట్టూ గ్రీల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం మతిస్థిమితం లేని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో తెలిసిందని ఘటన జరిగిన వెంటనే గ్రామ పెద్దలతో పాటు పోలీసులు అధికారులతో చర్చించి ఆవంచనియ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమయం మనంతో వ్యవహరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గ ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్,సిఐ వినాయక రెడ్డి, గ్రామమాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి,రుద్రారం పిఏసిఎస్ అధ్యక్షులు పాండు,మాజీ ఎంపీటీసీలు రాజు, హరిప్రసాద్ రెడ్డి, నాగరాజు,శ్రీనివాస్, గ్రామపురా ప్రముఖులు పాల్గొన్నారు.

# సంచార జాతుల మహిళలకు పలు సమస్యలపై వివరణ

**ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం):**
శుక్రవారం రోజు తెలంగాణ సంచార జాతుల మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని పోచమ్మల గల్లీలో పోచమ్మల పెద్దమ్మల కుల ప్రజలకు జగిత్యాల బీసీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జి. సునీత తో అలాగే ఇబ్రహీంపట్నం మండలం తహసిల్దార్ తో పోచమ్మ లోళ్ళ పెద్దమ్మ ప్రజల సమస్యల గురించి చర్చించడం జరిగినది ప్రజలు ముఖ్యమైన సమస్య అనగా నేటికీ మేము డేరల కింద జీవిస్తున్నాము ఎన్నోలకు గురవుతున్నాము మాకు ప్రాణ రక్షణ లేదు కాబట్టి మేము ఉంటున్న పోరంబోకు భూమిలో (ప్రభుత్వం) నివసిస్తున్నాము కాబట్టి మాకు ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చి మేము స్థిరనివాసం ఉండే విధంగా సహకరించాలని ఎమ్మార్వోకు తెలియజేశారు.అదేవిధంగా బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి కి కూడా వివరించారు.వీరిద్దరూ కూడా ప్రజల జీవన విధానం చూసి చాలా చలించిపోయి వారి వంతుగా కలెక్టర్ కు ఒక రిపోర్టు



వెంటనే పంపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జి. సునీత ప్రజలను ఉద్దేశించి బిసి హాస్టల్ వసతి గురించి ముఖ్యంగా సంచార జాతి పిల్లలకు ఎలాంటి పరీక్ష లేకుండా ఆధార్ కార్డు తోటి అడ్మిషన్ తీసుకుంటున్నాము కాబట్టి మీ యొక్క పిల్లలను బీసీ వెల్ఫేర్ హాస్టల్లో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ప్రయత్నం చేద్దామని మీ ప్రజలందరూ పిల్లల చదువుల కోసం ఆలోచించి కచ్చితంగా చదువుకుంటేనే ఈరోజు ల్లో బ్రతికే అవకాశం ఉంది కాబట్టి మీ కులానికి చెందిన కోట అనిత మీ కొందరికి ఎంతో ఆదర్శంగా మీ ముందే కనిపిస్తుంది కాబట్టి చదువుకుంటేనే సమస్యలను పరిష్కరించుకోగలము అని ప్రజలకు వివరించారు.ప్రజలు కూడా తప్పకుండా బడికి పంపిస్తామని హాస్టల్కు కూడా పంపిస్తామని పిసి వెల్ఫేర్ ఆఫీసర్ కు వివరించారు.ఎమ్మార్వో ప్రజలకు తన ఆఫీసు నుండి చేసే సర్వీసు గురించి వివరించి తప్పకుండా ప్రత్యేకంగా మీ ప్రజలకు నా వంతుగా అన్ని పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ప్రజలకు వివరించారు. ముఖ్యంగా కులం సర్టిఫికెట్ పెన్షన్ కలెక్టర్ వెనువెంటనే సమర్పిస్తాను మీ గురించి కలెక్టర్ కు కూడా వివరించి మీరు ఇండ్ల పట్టాలు పొందే విధంగా నా వంతుగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నాయకుడు రావుల మారిన ధ్యానమైన గుర్రన్న రావుల ఎర్రన్న డి.లక్ష్మి రావుల పోశయ్య,పోశెట్టి రాకేష్,సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సేన నందిగామ మండల అధ్యక్షులుగా
# తోట మహేందర్ ఎన్నిక

కన్వీనర్ గా మహేష్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేత

ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఆధ్వర్యంలో నందిగామ మండల బీసీ సేన అధ్యక్షులుగా తోట మహేందర్ ను మండల కన్వీనర్ గా మహేష్ గౌడ్ ను నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి కమిటీని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, బీసీ అంటేనే ఆర్ కృష్ణన్న ఆర్ కృష్ణన్న అంటేనే బీసీలు అంటూ జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న అన్నారు అదే బీసీ సేన పనిచేస్తుందని వేస్తూ బీసీల ఐక్యమత్యాన్ని చాటుతూ రాజ్యాధికారం దిశగా పనిచేస్తుందని అన్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయకపోవడం దురదృష్టం అన్నారు దేశ జనాభాలో 60 శాతం బీసీలు ఉన్నప్పటికీ చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించకపోవడం కారణమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉన్న మక్కువ చట్టసభల అమలు చేయడంలో లేదని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం పార్టీ టూ పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తోట మహేందర్ కు కన్వీనర్ మహేష్ గౌడ్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం తాలూకా నాయకులు మహిళా నాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధమైన మాతృత్వం గర్భదారుల మధ్య
# ఆరోగ్యకరమైన సమయం అంతరం ఇదే ఇతివృత్తం..
### ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో భారీ ర్యాలీ..
### ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి విజయలక్ష్మి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు హెల్త్ స్లొగన్స్ చెప్పుకుంటూ షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి షాద్నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ,ఈరోజు మనము ఒక ముఖ్యమైన గ్లోబల్ అవసరాన్ని గుర్తిస్తాము అదే వరల్డ్ పాపులేషన్ డే.ప్రతి ఏడాది జూలై 11న జరుపబడే ఈరోజు మనకు ప్రపంచ జనాభా పెరుగుదల దాని ప్రభావాలు,మన బాధ్యతలపై అవగాహన కల్పిస్తుంది.

### ప్రపంచ జనాభా దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం..

ప్రపంచ జనాభా పెరుగుదల,దాని ప్రభావాలు,వాటిపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం రోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినోత్సవం యొక్కఇతివృత్తం ప్రణాళిక బద్ధమైన మాతృత్వం గర్భాదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం.ఇది ముఖ్యంగా.. జనసంఖ్య నియంత్రణ అవసరం,కుటుంబ సంక్షేమం,లింగ సమానత్వం వనరుల పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అని,ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ మొట్టమొదట 1989లో మొదలైంది . అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు.మన సమాజంలో యువతకు వారి జీవితాలు,వారి కుటుంబ ఆకాంక్షలను, సాఫీగా సాధించేందుకు, అవకాశాలు కల్పించడం,ఒక సమానత్వము,ఒక ఆశాపూరిత ప్రపంచంలాంటి సృష్టికి మార్గం చూపడమే ప్రధాన సంకల్పం అని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు.యువతకు సరైన విద్య,ఉద్యోగ , ఆరోగ్య సంరక్షణ, యువత వారు అనుకున్న కుటుంబాన్ని నిర్ణయం చేసుకునే హక్కులు కల్పించాలి అని, ఆరోగ్యం కోసం ఒక దృఢమైన వాతావరణాన్ని నిర్మిద్దాం అని,ఒక సారూప్యమైన ప్రపంచం, అందుబాటులో ఉండాలి అని, సామాన్యులకు ప్రత్యేక సేవలు అందించాలి అని,సమానత్వ అధ్యాయాలు పెంచాలని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల్ వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి,డాక్టర్ రాఘవేందర్,ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ కార్తీక్,డాక్టర్ జగదీష్,డాక్టర్ సంధ్య , డాక్టర్ ప్రవీణ,డాక్టర్ బిందు,హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు,బూర్గుల పిహెచ్ఎన్ మహేశ్వరి,హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ,చంద్రకళ,హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్,ఆఫీస్ సిబ్బంది రవికుమార్, గౌస్,లింగం ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో రిపోర్టర్ల పై చర్చ కంటే
# సమస్యలపై చర్చిస్తే బాగుండేది..

- తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ..
- జిహెచ్ఎంసి పరిధిలో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాల వార్తలను తట్టుకోలేకనే ఆరోపణలు..
- ఒక్కొక్క కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలపై కోట్లకు పడగలెత్తలేదా.?
- గత ప్రభుత్వ అవినీతి కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రిపోర్టర్ల పై ఆరోపణలు..
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు దూరం పెంచడానికి కొంతమంది ప్రజాప్రతినిధుల కుట్రనా.?
- అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ జోనల్ కమిషనర్ల నిర్లక్ష్యంతో కోట్ల నష్టం..
- మున్సిపల్ శాఖ సక్రమంగా నిర్వహిస్తే రాష్ట్ర బడ్జెట్ కు సరిపోయేంత నిధులు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రిపోర్టర్ల పై చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా మారాయని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు.నకిలీ రిపోర్టర్లు ఒరిజినల్ రిపోర్టర్లు ఎలా ఉంటారు జిహెచ్ఎంసి స్టాండింగ్ సభ్యులు తెలపాలని సూచించారు.ఒక సంస్థలో పనిచేస్తున్న అందరి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన కొంతమందికి ఇచ్చి చాలామందికి ఇవ్వకుండా పెద్దపెద్ద మీడియా సంస్థలు పనిచేస్తున్న రిపోర్టర్లు నకిలీ ఎలా అవుతారు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మేయర్ తెలపాలని పేర్కొన్నారు.గత ప్రభుత్వం నుండి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కార్పొరేటర్లు అదే ప్రజాప్రతినిధులు అనేక అవినీతి ఆక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కోట్లలో సంపాదించిన విషయంపై స్టాండింగ్ కౌన్సిల్లో చర్చిస్తే బాగుండేదని నా డివిజన్లో ఎన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అని గొప్పలు చెప్పుకుంటే దానిపై చర్చ జరిగి ఉంటే బాగుండేది కానీ వాళ్ళ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న జర్నలిస్టులపై కక్ష సాధింపులు చేస్తూ రేవంత్ సర్కార్కు చెడ్డపేరు తీసుకొస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పై జర్నలిస్టులు కచ్చితంగా వార్తలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు అంటేనే ప్రజల పక్షాన అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకువెళ్లే వారధులు అన్న విషయం అధికారులు పాలకులు మర్చిపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో మీ వార్తలు కవర్ చేయడానికి అందరూ రిపోర్టర్లు కావాలి.మీ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్నందుకు ఇప్పుడు నకిలీ ఒరిజినల్ రిపోర్టర్ లంటూ పేర్లు పెట్టడం మీకే సాధ్యమని గౌటి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.కొన్ని ఆర్ఎన్ఐ లేని పత్రికల రిపోర్టర్లు,యూట్యూబ్ ఛానల్ పేర్లతో అక్రమ నిర్మాణ దారులను వేధిస్తున్న విషయం నిజమేనని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి దానిని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పటికీ ప్రోత్సహించదని తెలిపారు.కానీ మీడియా పేరుతో అందరిని ఒకే గుడికి కింద చూడడం ఎంతవరకు సమంజసమని ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలపై వార్తలు రాస్తే ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజలలో తిరగలేదని కేవలం రిపోర్టర్లు ఎవరిని ఇబ్బందులకు గురి చేయకూడదన్న సదుద్దేశంతో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని రాయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇప్పుడు ఉన్న కార్పొరేటర్ల పై జర్నలిస్టులందరూ వాస్తవాలు రాస్తే రాబోయే ఎలక్షన్లలో ఒక్క కార్పొరేటర్ డిపాజిట్ కూడా రాదని రిపోర్టర్లను చులకన చేస్తూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో చర్చించడం కాలం వృధా తప్ప ఇంకేమీ లేదన్నారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క కార్పొరేటర్ కోట్లకు పరిగెత్తారని అదే జిహెచ్ఎంసి కి ఆదాయం తెచ్చిపెట్టే విధంగా ఒక్క కార్పొరేటర్ కూడా తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ఆదాయం కరెక్ట్ గా చేస్తే మన రాష్ట్ర బడ్జెట్ అంత ఉంటుందని అంత ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తుంది ప్రజా ప్రతినిధులు అధికారులే అన్నారు. డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ల అవినీతితోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయన్నారు. జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం ఉండి కూడా నిరుపయోగమే అన్నారు.కావాలంటే దానిపై చర్చ పెట్టాలని గౌటి రామకృష్ణ సూచించారు. జిహెచ్ఎంసి రోడ్ల మరమ్మత్తులు,వీధి దీపాలు,మొక్కల పెంపకాలు,పార్కుల నిర్వహణ,ఫుట్ పాత్ ల ఆక్రమణ ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి,వాటిపై స్టాండింగ్ కమిటీ సభ్యులు చర్చలు జరపరు,సమస్యలు తీర్చరు కానీ రిపోర్టర్ల పై చర్చలు పేరుతో రిపోర్టర్ల మనోభావాలను దెబ్బతీయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

### గత ప్రభుత్వ కార్పొరేటర్లే రిపోర్టర్లపై ఆరోపణలకు ముఖ్య కారణం

గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు మీడియాపై రేవంత్ రెడ్డి సర్కార్ లో రిపోర్టర్లను చులకన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు మధ్య దూరాన్ని పెంచడానికి కొంతమంది కార్పొరేటర్లు ఇలా చేయడం జరుగుతుందని, అవినీతి చేసింది గత ప్రభుత్వంలో,రిపోర్టర్ల పై ఆంక్షలు పెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనా.? ఇది కేవలం రేవంత్ సర్కారుపై జరుగుతున్న రాజకీయ కుట్రగా గౌటి రామకృష్ణ పేర్కొన్నారు.

## రెండు కోట్ల 51 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన: జిఎంఆర్..



**ప్రజావినికిడి,(సంగారెడ్డి):**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ,ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలలో సిసి రోడ్లు, యాదవ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం,ముదిరాజ్ సంఘం స్మశాన వాటికలలో రెండు కోట్ల 51 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలతో పాటు పట్టణంలో మౌలిక వసతులతో పాటు సిసి రోడ్లు,యుజిడీలు నిర్మిస్తున్నామని తెలిపారు.స్మశాన వాటికలలో మౌలిక వసతుల కోసం నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.కాలనీల మధ్య అంతర్గత రహదారుల నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అరుహులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ..వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,యువ నాయకులు పృథ్వీ రాజ్,పట్టణ పుర ప్రముఖులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ బీసీలను మోసగించిన కాంగ్రెస్..

### ఆర్డినెన్స్ కంటే గెజిట్ నోటిఫికేషన్ కే చట్టబద్ధత..
### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్..

**ప్రజావినికిడి,(మహబూబ్ నగర్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తుందని అమలుకు సాధ్యం కాని విధంగా 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ కు క్యాబినెట్ మీటింగులో నిర్ణయించడాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ తప్పు పట్టాడు.
బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ,స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదని అందుకే మొదటి నుంచి కులగణనలో కూడా శాస్త్రీయతను పాటించకుండా ఎన్నికల నిర్వహణపై దాటవేత ధోరణిని అవలంబిస్తోందన్నాడు
ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి ఉండి ఉంటే అసెంబ్లీ మండలిలో బిల్లు ఆమోదం పొందగానే గవర్నర్ ఆమోదింపజేసుకొని గెజిట్




తీసుకొచ్చి ఎన్నికలు నిర్వహించేది కానీ ఏడాదిపాటు ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ఇపుడు ఆర్డినెన్స్ తెచ్చి కోర్టుల్లో వీగిపోయేలా చేసే కుట్రకు మరోసారి తెరలేపింది అని శ్రీనివాస్ సాగర్ అన్నాడు.ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకొచ్చే ఈ విధమైన ఆర్డినెన్లు కోర్టులో నిలబడవు అని శ్రీనివాస్ సాగర్ అభిప్రాయపడ్డారు.
కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని తీసుకెళ్లి పార్లమెంట్లో బిల్లు ఆమోదం తెలిపిన తర్వాత 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అదేవిధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షంలో గతంలో అధికారంలోకి రావడానికి బీసీలు ఏ విధంగా కృషి చేశారో ఇప్పుడు మీ అధికారాన్ని దూరం చేసేందుకు కూడా అంతే విధంగా బీసీ సమాజం మొత్తం ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, డిస్టిక్ క్లబ్ మాజీ జాయింట్ సెక్రటరీ మాద్దూరి కృష్ణ, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు సి.మహేందర్,బీసీ జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్,బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్ 42% కాదు
## జనరల్ సీట్లు మొత్తం ఇచ్చిన ఉపయోగం లేదు..

**బీసీలపై ప్రేమ ఉంటే మాటలు వద్దు ముఖ్య మంత్రి,మంత్రిపదవులు,ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వండి!**

**బీసీ రిజర్వేషన్ల పేరిట రెడ్లు%-%వెలమలతో ప్రెస్ మీట్? చిత్తశుద్ధి లేదన్న నిర్ధారణ..**

**ప్రెస్ మీట్ వేదిక మీద పట్టనంత తక్కువ మంది కాంగ్రెస్ లో ఉన్నారా బీసీలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**బీసీలకు స్థానిక ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను మినహాయించి మిగిలిన అన్ని స్థానాలను బీసీలకే కేటాయించిన ఎలాంటి ఉపయోగం లేదు కాంగ్రెస్ 42% ఇచ్చి బీసీలకు ఎంతో చేస్తున్నాం అని పార్టీ చెప్పుకోవడం బాధాకరం జేపీటీసీ ఎంపీటీసీ సర్పంచ్ లుగా మేము ఏ చట్టాలను చేసుకోగలం??మా వర్గాలకు ఏం న్యాయం చేసుకోగలం?? నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే..అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల జనాభా మేరకు టికెట్లు ఇవ్వండి ముఖ్యమంత్రి పదవి ఇవ్వండి.ఇప్పుడు బీసీలకు మీరన్న అదే 42% ప్రకారం మంత్రి పదవులు అయినా ఇవ్వండి.పాలనా వ్యవస్థలో బీసీలకు వాటా కాగితాల్లో కాదు పదవుల్లో చూపించండి! కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రివర్గంలో బీసీలు ఎంతమంది ఉన్నారు?? కీలక నిర్ణయాల్లో బీసీలకు తక్కువ ప్రాధాన్యం.రాజకీయ నాటకాలు,ఓటు బ్యాంకు కోసం బీసీల పేరుతో డ్రామాలు! బీసీల పట్ల ప్రేమ ఉందంటూ మాటల తూటాలు పేలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వాస్తవం అందరికీ తెలిసిందే. ఇటీవల జరిగిన ప్రెస్ మీట్‌లో "స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లను బీసీలకు ఇస్తున్నాం" అని చెప్పిన కాంగ్రెస్ నేతలు బీసీ ల కోసం మాట్లాడే వేదిక మీద రెడ్డి, వెలమ నేతలతో కూర్చొని ఈ ప్రకటన చేయడం చూస్తే అసలు చిత్తశుద్ధి ఏమిటో బయటపడుతోంది.ఈ వేదిక మీద పట్టలేనంత మంది ఉన్నారా బీసీ లు మీ పార్టీలో బీసీ అంశాలపై బీసీలకు మైక్ ఇవ్వలేని పరిస్థితి అంటే మా సమస్యల మీద మా స్వరం వినిపించే స్వేచ్ఛ కూడా లేదన్నట్టే కదా? అని బీసీ నేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ప్రకటన విడుదల చేశారు.

## మహబూబ్ నగర్ కార్పొరేషన్ లోని ఆరవ వార్డు పోచమ్మ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం..
## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ జిమ్ పార్క్ లో ఐమాక్స్ లైట్ల
### ఏర్పాట్లకై స్థానిక ఎమ్మెల్యే,కమిషనర్ కు వినతిపత్రం.





**ప్రజావినికిడి,(మహబూబ్ నగర్):**
కార్పొరేషన్ లోని 6వ వార్డు లోని పోచమ్మ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండా పురుషోత్తం రెడ్డి రాఘవాచారి ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ యన్నెం శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం సమర్పించి సమస్యలు తీర్చాలని కోరినారు స్పందించిన ఎమ్మెల్యే కమిషనర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరించమని తెలియజేశారు కాలనీ పెద్దలు మహబూబ్ నగర్ కార్పొరేషన్ కమిషనర్ గౌరవ శ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించి సమస్యలు తీర్చమని కోరినారు ఎమ్మెల్యే ఆదేశానుసారం రేపు ఉదయం 8 గంటలకు పోచమ్మ కాలనీ పర్యటించి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండా పురుషోత్తం రెడ్డి,వడ్ల రాఘవాచారి,రాయల రమేష్,పాకాల వెంకటయ్య, నారాయణ,ఈరనాగురు కృష్ణయ్య,యాంకీ రమేష్ మొదలగు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాటిస్తే తప్పం..మడమ తిప్పం
# బీసీ బిడ్డలకే రాజ్యాధికారం..

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. -మాది "ఫామ్ హౌస్" కేబినెట్ కాదు..**


**- దేశానికి తెలంగాణ ఆదర్శం - 42% బీసీలకు రిజర్వేషన్ సాహసోపేతమైన నిర్ణయం..**

**-100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు వెళ్లిందట..!**

**- షాద్ నగర్ మీడియా సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నాయకులు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీసీల రాజకీయ అభ్యున్నతికి కామారెడ్డిలో ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం మాటిస్తే తపం మడమతిప్పం అన్న విధంగా 42% రిజర్వేషన్ స్థానిక ఎన్నికలకు చేసి చూపించడం జరిగిందని ఇది గొప్ప సాహసోపేత చారిత్రాత్మక నిర్ణయం అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో బీసీ సేన తదితర కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల బీసీ నాయకులతో కలిసి మీడియాతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తమది ఫామ్ హౌస్ క్యాబినెట్ కాదని సెక్రటరీయేట్ కేబినెట్ అని శంకర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఉద్దేశించి విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని అన్నారు.రాజకీయ చరిత్రలోనే సంచలనం రేకెత్తించే గొప్ప సాహసోపేతమైన 42 శాతం బీసీలకు రిజర్వేషన్ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సందర్భంగా మాట ఇచ్చి నేడు నెరవేర్చబోతున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత క్లిష్టమైన సరే వాటిని అమలు చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజస్కాంతాలపై వేసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు 42 శాతం బీసీల రిజర్వేషన్ ఒక శిలా శాసనమని అన్నారు. గతంలో రెండు శాతం ఉన్న వర్గాలు దేశాన్ని పాలించాయని 7 శాతం ఉన్న వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను, 0.5 శాతం ఉన్న వర్గాలు తెలంగాణను సుదీర్ఘ కాలం పాలించాయని ఇది రాజకీయ అసమానతలకు అన్యాయాలకు నిదర్శనం అని అన్నారు.కుల గణనపై భారత్ జోడోయాత్ర సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశానికే నేడు కులగనన ఆదర్శమైందని అన్నారు.




### 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు వెళ్లిందట..!

100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు వెళ్లినట్టు జాగృతి నాయకురాలు కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత బిసిల రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మద్యం కుంభకోణంలో చిక్కుకుని జైలు పాలైన వాళ్ళు కూడా నీతులు చెబుతున్నారని విమర్శించారు.మాట ఇస్తే కాంగ్రెస్ పార్టీ తప్పదని ఎవరో ఉద్దర సలహాలు తమకు అవసరం లేదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.బీసీలపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బీసీ కులగన్నన తదితర రిజర్వేషన్ అంశాలను పురస్కరించుకొని ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై పూర్తి చిత్తశుద్ధి ఉందని అన్నారు బీసీ బిడ్డల కోసం రాజ్యాధికారాన్ని తెచ్చేందుకు గతంలో బీసీ నేత ఆర్ కృష్ణయ్య తదితర బీసీ నాయకులతో కలిసి అనేక చర్చలు జరిగాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో బీసీ సేన ఆధ్వర్యంలో మహిళలు తదితర సంఘాల నాయకులు పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు చేపడుతుండడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని బీసీల ఐక్యత కోసం పోరాడిన బీసీ సేన సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో మహిళా రిజర్వేషన్లు కూడా ప్రకటించబోతున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు - బిసి సేన

బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అంటూ బీసీ సేన షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కత్తి చంద్రశేఖరప్ప కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు బిసి సేన తరపున తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుంటారని డీసులనుదేశించి ఆయన మాట్లాడారు. అదేవిధంగా బీసీ సేన అసెంబ్లీ నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ,గ్రామ గ్రామాన తిరుగుతూ బీసీలను రాజకీయ చైతన్యవంతం చేస్తున్నామని ఇప్పుడు బీసీలకు రాజకీయంగా ఎంతో గొప్ప అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు.పట్టణ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ,గత కొంతకాలంగా నియోజకవర్గంలో బిసి సేన కార్యక్రమాలు జోనందుకున్నాయని అదేవిధంగా పట్టణంలో కూడా బీసీ మహిళలను ప్రజలను చైతన్యవంతం చేయడం ఇప్పుడు బీసీ ఫలాలు స్థానిక రిజర్వేషన్లలో అందుతుండడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షురాలు జలజ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులకు బిసి సేన తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఓబిసి నియోజకవర్గం ఇంచార్జ్ జాకరం చంద్రశేఖర్,బిసి సేన నాయకులు అసెంబ్లీ పరిధిలోని బీసీ సేన నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపాలిటీ అభివృద్దే నా లక్ష్యం

**అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**ప్రజావినికిడి,(కొత్తూరు):** మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ లోని 12వ వార్డులో వైస్ చైర్మన్ డోలి రవీందర్ ఆధ్వర్యంలో కేశవులు ఇంటి నుండి సత్యనారాయణ ఇంటి వరకు అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ పనులను కొత్తూరు మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ, మునిసిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్లు పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్,సి చంద్రకళ రాజేందర్ గౌడ్,మాదారం నర్సింహా గౌడ్,జె అనిత శ్రీనివాస్ గౌడ్,పి సోమ్లా నాయక్,పాశం గణేష్, పీర్లగూడెం శంకరయ్య గౌడ్,పాశం రమేష్,ఎమ్ డీ విస్కిన్,సి హెచ్ సురేష్,ఇరిగిజ్జ రమేష్,గడ్డం రమేష్,అబ్దుల్ ఘని,సతీష్,మంగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేశబోయిన శ్రీధర్ పుట్టిన రోజు పై పలువురు ప్రశంస




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** హైదరాబాద్ సెంట్రల్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి,కేశబోయిన శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు ప్రశంసించారు.భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి,బీజేపీ నేతలు,నాయకులు, అధికారులు, స్నేహితులు, అభిమానులు అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ అభిమానించి తనను ఆదరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా దేశ ప్రధాని తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపడంతో తనలో మరింత స్థైర్యాన్ని పెంచిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీకి మరిన్ని సేవలు చేస్తానని కొనియాడారు.

## షాద్ నగర్ నియోజకవర్గం ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42 % రిజర్వేషన్ కల్పించాలని కాబినెట్ తీర్మానం చేసినందుకు ధన్యవాదలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు
# కల్పించటం చరిత్రాత్మక నిర్ణయం

**ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావు.. -గాంధీ భవన్ లో ఘనంగా బీసీ రిజర్వేషన్ సంబరాలు..**

**రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలి. మంత్రి వాకిటి శ్రీహరి..**

**సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం లో రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపటం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవ రావు తెలిపారు.విద్య, ఉద్యోగాలతో పాటు..స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడా మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది.ఈ నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అదేవిధంగాఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ పెంపుదల కోసం ప్రయత్నం చేసి సాధించలేకపోయామని,కానీ నేడు ఎంతో పట్టుదలతో కామారెడ్డి డిక్లరేషన్ అమలుకోసం కోర్టు పరంగా చిక్కులు రాకుండా డెడికేషన్ కమిషన్ నియమించామని తెలిపారు.రిజర్వేషన్ పెంపుదలకు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అతి త్వరలో రిజర్వేషన్లు అమలుచేసి చిరకాల స్వప్నము సాధించబోతున్నామని తెలిపారు.

# రాష్ట్రంలోబీసీల శకం ప్రారంభమైంది..

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు వ్యాఖ్య..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):**భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు శుక్రవారంనాడు ఆయన శంషాబాద్లో బీసీహక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకుంటున్న పరిస్థితి నేడు కనిపిస్తున్నదని ఒకపక్క ఎమ్మార్పీఎస్ వర్గీకరణ మరో పక్క స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు బీసీ ఉద్యమాలకు తలొగ్గి రాష్ట్రంలో బీసీ కులగణనను చేపట్టడం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపి రాష్ట్రపతి ఆమోద ముద్రకై డిమాండ్ చేయడం మరోపక్క కరుడుగట్టిన బీసీ వ్యతిరేక పార్టీ బిజెపి కూడా బీసీ ఉద్యమాలకు తలవంచి బీసీ కుల గణన చేపడతామని ముందుకు రావడం..ఇవన్నీ కూడా బీసీ ఉద్యమ విజయాలుగా భావించవచ్చని ఆయన అన్నారు.

సెప్టెంబర్ 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు రాష్ట్ర బిజెపి నేతలు రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు బిజెపి మంత్రులు కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు సాధించాలని అందుకు కాంగ్రెస్ బిజెపి సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయం చేయాలని ఇప్పుడు బీసీలకు అన్యాయం జరిగితే మరో 10 ఏళ్లపాటు బీసీలు వివక్షతకు గురువుతూనే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లోనూ 42 శాతం రిజర్వేషన్ తేల్చకుండా స్థానిక ఎన్నికలకు వెళ్ళనీయబోమని అందుకు అవసరమైతే రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలను ఐక్యం చేసి బీసీ ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశానికి కేతరాజు నరసింహ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టారు.

సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు జే. ఆనంద్ గౌడ్,రాములు గౌడ్,జిల్లా కోశాధికారి పొన్నాడి శ్రీనివాస్,కుంచాల సౌజన్య, మారేబోయిన నరేందర్, సదానంద గౌడ్,పడమటి వెంకటయ్య,దేరంగుల శంకర్ రాపోలు రమేష్,బండారి రేణుక, కొండేబాలరాజు, పాల్గొన్నారు.

# ప్రతి మండలానికి
# 4-6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు..

**ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో..**
**ఈనెల 27వ తేదీన అర్హత పరీక్ష**
**ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసి భూ సమస్యలపై సామాన్యులకు మెరుగైన సేవలందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో,ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుమంది వరకు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రిగారు మాట్లాడారు.
ఇందుకు సంబంధించి ఈనెల 27వ తేదీన శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని ఆ తర్వాత 28, 29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహిస్తామని, ఆగస్టు 12వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.తుది పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు.
భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావలన్న లక్ష్యంతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 10 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని ఇందులో తొలివిడతలో 7వేల మందికి 33 కేంద్రాల్లో మే 26వ తేదీనుంచి శిక్షణ ప్రారంభించామని ఈనెల 26తో 50 రోజుల శిక్షణ పూర్తవుతుందని తెలిపారు.మిగిలిన 3వేల మందికి ఆగస్టు 2వ వారం నుంచి శిక్షణ ప్రారంభిస్తామని తెలిపారు.
రెవెన్యూ,సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.
రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం విఆర్వో, వి ఆర్ ఎలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో అర్హత పరీక్ష నిర్వహించగా
3554 మంది ఎంపికయ్యారని తెలిపారు. మరోసారి అవకాశం కల్పించాలన్న రెవెన్యూ సంఘాల అభ్యర్థన మేరకు ఈనెల 27న మరోసారి వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి**

గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలలో ప్రయోగాత్మకంగా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.
పైలెట్ గ్రామాలైన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలు,జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలు,ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలు,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలలో మొత్తం ఐదు గ్రామాలలోని 2988 ఎకరాలలో చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈసర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు.
దీని వల్ల భూమి సమాచారం, పారదర్శకత,వివాద పరిష్కారం,భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ నూతన క్యాబిన్ల ను
# ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..






**ప్రజావినికిడి,(నాగోల్):**
ఆదర్శ్ నగర్ కాలనీ ఆర్టీవో ఆఫీస్ ప్రక్కన నాగోల్ మెయిన్ రోడ్ లో గల సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రాడెవలపర్స్ నూతనంగా క్యాబిన్లను ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూమిపై పెట్టుబడి పెడితే భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అందువలన ప్లాట్లను తీసుకొని ఉంచుకుంటే ఎప్పుడో ఒకప్పుడు అవసర నిమిత్తం ఉపయోగపడతాయని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.ఎండి కల్లం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ, మావద్దఓపెన్ ప్లాట్స్ అపార్ట్మెంట్స్ ఫ్లాట్స్ స్టూడియో ప్లాట్స్ ఫార్మ్ ల్యాండ్స్‌విల్లాస్ స్టూడియో ప్లాట్స్ పామ్ ల్యాండ్‌అతి నమ్మకంతో మా సంస్థ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా బివి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలోసిరి ఇన్ఫ్రా డెవలపర్స్ ఫౌండర్ ఎండి కల్లం వెంకటేశ్వర రెడ్డి
కల్లం రాజేశ్వరి రెడ్డి చైర్మన్ అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులతో మెరుగైన దిగుబడి




**అనంతగిరి:జులై 11ప్రజావినికిడి**నానో ఎరువుల వినియోగంతో మెరుగైన దిగుబడి సాధించవచ్చని ఇఫ్కో డిస్టిక్ మేనేజర్ ఏ వెంకటేశు,కృషి విజ్ఞాన్ కేంద్రం గడ్డిపల్లి చెందినశాస్త్రవేత్త కిరణ్, ఎం ఈ మార్క్ ఫైడ్ దేవేందర్ లు అన్నారు.అనంతగిరి మండలం పరిధిలోని ఖానాపురం పీఎసీఎస్ కార్యాలయ ఆవరణలోవ్యవసాయ శాఖ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలోనానో యూరియా,డీఏపీ వినియోగంపై శుక్రవారం మునగాల,హుజూర్నగర్ మేళ్లచెరువు, కోదాడ బ్రాంచ్ ల సెక్రటరీ లు, సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలి. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నానోరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను యూ వివరించాలి. రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలని సూచించారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుంద అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల వ్యవసాయ అధికారి అందె సతీష్, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు
# 42శాతం రిజర్వేషన్లు

**హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం**

**మాది: పొన్నం**



హైదరాబాద్, **జులై 11ప్రజావినికిడి** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు– బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు‘అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.
-----

# మునిసిపాలిటీ సిబ్బందికి
# పోషకాహారం పై అవగాహన కార్యక్రమం

**మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం**
**వైద్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు**
**ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ముఖ్య అతిథి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపల్ ఆఫీసులో షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ వి.సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరమునకు, ముఖ్యఅతిథిగా షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి వచ్చి,మునిసిపల్ లో పనిచేస్తున్న ఆర్పి లకు మరియు మున్సిపల్ సిబ్బందికి బ్రెస్ట్ క్యాన్సర్ పైన ఆరోగ్య అవగాహన కల్పించారు.స్త్రీలలో బ్రెస్ట్ క్యాన్సరు మొదటి స్టేజ్ లోనే ఎలా గుర్తుపట్టాలో,సెల్ఫ్ టెస్ట్ ఎలా చేసుకోవాలో,తదుపరి బ్రెస్ట్ స్కానింగ్ గురించి,వారు తీసుకునే పోషక హారముపై అవగాహన కల్పించారు.ఆరోగ్య శిబిరమునకు హాజరైన మున్సిపల్ ఆర్పిలకు మరియు సిబ్బందికి మొత్తం 26 మందికి బీపీ సుగరు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 18 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.18 మందిలో ముగ్గురికి కాంట్రాక్ట్ ఉంది అని గుర్తించారు.మిగతా వారందరికీ వారి యొక్క ప్రాబ్లమ్స్ కు సంబంధించిన మందులు అందజేశారు. అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో కేంద్రహెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌జన్మదిన సందర్భంగా నోటు పుస్తకాలు పెన్నులు పండ్లు పంపిణీ..



**ప్రజావినికిడి,(నాగోల్):**శుక్రవారం రోజ నాగోల్ డివిజన్ బీజేవైఎం ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి మాజీ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ జన్మదిన సందర్భంగా బండ్లగూడ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పెన్నులు పండ్లు పంపిణీ చేయడం జరిగింది అలాగే కేక్ కటింగ్ కూడా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వారితో పాటు బిజెపి నాయకులు సిద్ధల ఐలయ్య,పంగ శ్యామ్ కుమార్,సంజీవ రెడ్డి,మైనం రాజేష్,పద్మా రెడ్డి,అరుణ బీజేవైఎం అధ్యక్షులు కన్న యాదవ్,బీజేవైఎం జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్,నాయకులు మనోజ్,రాము గౌడ్,శివ కురుమ,శివ బద్రి తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లుతో కవితకు ఏం సంబంధం

**ఆమె క్రెడిట్ కొట్టే ప్రయత్న మేందో**

**ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం**



న్యూఢిల్లీ, **జులై 11ప్రజావినికిడి:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు.. బీసీ బిల్లుకు ఏం సంబంధమని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై ఆమె హడావుడి చేస్తుందంటూ మండిపడ్డారు. బీసీ బిల్లును సైతం కవిత హైజాక్ చేస్తుందని ఆరోపించారు. అయినా ఈ బిల్లు ఆమోదం పొందడంలో నీ పాత్ర ఏమిటంటూ కల్వకుంట్ల కవితను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. బీసీలపై ముసలి కన్నీరు కార్చడం మానేయాలంటూ ఆమెకు ఆది శ్రీనివాస్ హితవు పలికారు.
లేని రంగులు పూసుకుంటే ప్రజలు నమ్ముతారనేది వారి భ్రమని వ్యంగ్యంగా అన్నారు. కవిత మై డియర్ డాడీ అంటూ ఒక లేఖ రాసింది.. డాడీ మీరు ఇంటికి పరిమితం అయ్యారని కవిత అంటు–ందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆది శ్రీనివాస్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా బీసీలు అందరూ సంబరపడి పండగ చేసుకుంటు–ంటే కవిత ఏదో కష్టపడినట్లు–గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఆర్డినెన్స్ తీసుకు రావడం బీసీల విజయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లోని బీసీ నేతలంతా.. కాంగ్రెస్ పార్టీని అభినందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు– ఆయన మంత్రి వర్గం కష్ట పడుతుందన్నారు.
ప్రతిపక్ష నేతగా ఉండి కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలన్నీ మద్దతుగా ఉంటాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన బిల్లు.. కేబినెట్‌లో ఆమోదం పొందిన జులై 10వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆది శ్రీనివాస్ అభివర్ణించారు. అలాగే రాష్ట్రంలో శాస్త్రీయంగా కుల గణన జరిగిందన్నారు. బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆ యా వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ క్యాంపెనర్‌గా పని చేస్తున్నారన్నారు. ఈ బిల్లును అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి సైతం పంపించామని గుర్తు చేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉంటే.. దానిని 21 శాతానికి దింపిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెల్లిందని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

# అత్యధిక జనాభా మనకో అసెట్

## మానవ వనరులను వినియోగించుకోవాలి -జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**అమరావతి, జులై 11ప్రజావినికిడి**

జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

# కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

## విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు

## ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం




**అమరావతి,జులై 11ప్రజావినికిడి**కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు..

అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ- నియమించి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ-.. చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు- విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



**తిరుమల, జులై 11ప్రజావినికిడి**

టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

## జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ



**టోక్యో, జులై 11ప్రజావినికిడి**

ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఎఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మీటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించు కునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది.

జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్‌ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

# దొంగచాటుగా మామిడికాయలు తెచ్చి రోడ్డుపై పోసి తొక్కించడమే వైసీపీ వాళ్ల సంస్కారం : నాదెండ్ల మనోహర్

**ప్రజలను బెదిరించడమే వైసీపీ నాయకులకు తెలుసన్న మంత్రి నాదెండ్ల మనోహర్**

**ధాన్యం సొమ్ము వంద శాతం రైతుల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడి**

**రైతుల పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరిన నాదెండ్ల**

**జులై 11ప్రజావినికిడి**



మామిడి కాయలను దొంగచాటుగా తెచ్చి రోడ్డుపై పోసి తొక్కించడం వైసీపీ వాళ్ల సంస్కారమని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గుంటూరు జిల్లా తెనాలిలో నిన్న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ ఇటీవల చేపట్టిన మామిడి రైతుల పరామర్శ యాత్రపై ఆయన విమర్శలు గుప్పించారు. గతంలో మనిషిని, ఇప్పుడు మామిడి కాయలను జగన్ తొక్కించారని ఆరోపించారు.ప్రజలను బెదిరించడమే వైసీపీ నాయకులకు తెలుసని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అధిగమించి రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. 2024-25లో ధాన్యం సొమ్ము వంద శాతం రైతుల ఖాతాల్లోకి జమ చేశామని, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని అన్నారు.కేవలం ఫోటోలు, వీడియోల కోసం వైసీపీ నేతలు మామిడి పంటను ట్రాక్టర్ తో తొక్కించడం దుర్మార్గమని మంత్రి అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, పోలీసులతో పాటు వ్యవస్థలో ఉన్న వ్యక్తులను బెదిరించడం సరికాదని, రైతు పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకు రావాలని మంత్రి నాదెండ్ల సవాల్ విసిరారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రయత్నించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఇంధన సరఫరా స్విచ్ ఆఫ్ ?

## ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం



వాషింగ్టన్ **జులై 11ప్రజావినికిడి**ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది.

అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు.

మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు- చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

